జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

నిజామాబాద్ | సోమవారం 4 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 92 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# కామారెడ్డిలో భారీ అగ్నిప్రమాదం

## 12 షాపుల దగ్ధం.. భారీగా ఆస్తినష్టం

**కామారెడ్డి, మే 3:**

తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి పట్టణం పాత బస్టాండ్ వద్ద భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 12 షాపులు దగ్ధమయ్యాయి. పాత బస్టాండ్ మూలమలుపు వద్ద ఉన్న సుమారు 12 షాపులు అగ్నికి ఆహుతయ్యాయి . 12 షాపులకు సంబంధించి రూ. 50 లక్షల వరకూ ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు చెబుతున్నారు. ప్రమాదవశత్తు అగ్ని ప్రమాదం జరిగిందా? లేక ఎవరైనా కావాలనే నిప్పంటించారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందా లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు. దుకాణాలు దగ్ధం కావడంతో బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ధర్మారావుపేట్ ప్రభుత్వ పాఠశాలలో

# 100% ఉత్తీర్ణత



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశిష్ట ఫలితాలు నమోదు చేయడంతో, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్ ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శాలువాలు, మెమెంటోలు అందజేసి అభినందించిన సర్పంచ్ షేక్ ఉమర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు సాధించిన ఫలితాలు వారి శ్రమకు నిదర్శనమని, ఈ విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల నిరంతర శ్రమ, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల క్రమశిక్షణ ప్రధాన కారణాలని తెలిపారు.

## సొంతింటి కల నెరవేరుస్తున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం



కామారెడ్డి రూరల్ మే 3 ప్రజా జ్యోతి  పాల్గొన్న కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి  సర్పంచ్ చింతాల దివ్య రవి తేజ గౌడ్  పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మించబడిన గృహాల్లో లబ్ధిదారులు గృహప్రవేశం చేయడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. నూతన గృహాల్లో అడుగుపెట్టిన కుటుంబాల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. గ్రామమంతా పండుగ వాతావరణంలో కళకళలాడింది.

# తిమ్మక్‌పల్లి గ్రామంలో నల్ల పోచమ్మ జాతర ఏర్పాట్లు

**కామారెడ్డి రూరల్ మే 3 ప్రజా జ్యోతి**
వచ్చే శుక్రవారం జరిగే జాతరకు గ్రామమంతా సిద్ధం సంప్రదాయం, భక్తి, ఐక్యతకు నిదర్శనంగా ముందస్తు కార్యక్రమాలు కామారెడ్డి మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామంలో గ్రామదేవత నల్ల పోచమ్మ జాతరను పురస్కరించుకొని గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ప్రతి సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ జాతరను ఈ ఏడాది కూడా వచ్చే శుక్రవారం ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు ప్రారంభించారు. జాతర ఏర్పాట్లలో భాగంగా నల్ల పోచమ్మ ఆలయానికి కొత్త రంగులు వేయించడం, ఆలయ పరిసరాలను శుభ్రపరచడం, విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేయడం, భక్తుల రాకపోకలకు సౌకర్యాలు కల్పించడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏర్పాట్లలో పాలుపంచుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి పర్యవేక్షించగా, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా జాతర ఏర్పాట్లలో పాల్గొనడం ద్వారా గ్రామ ఏకతా భావం ప్రతిఫలించింది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, నల్ల పోచమ్మ జాతర తిమ్మక్‌పల్లి గ్రామానికి ఎంతో ప్రాచీనమైన సంప్రదాయ పండుగ అని, ఈ జాతర కోసం గ్రామ ప్రజలు వారం రోజుల ముందుగానే పనులు ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ఇంటింటా శుభ్రపరిచే కార్యక్రమాలు, పండుగ కొనుగోళ్లు, బంధువులను ఆహ్వానించడం, ప్రత్యేక వంటకాలు సిద్ధం చేయడం వంటి పనులతో గ్రామమంతా సందడిగా మారిందని తెలిపారు. జాతర రోజున ప్రత్యేక పూజలు, బోనాలు, హారతులు, సంప్రదాయ కళా ప్రదర్శనలు, గ్రామస్థుల భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. సమీప గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా వేస్తున్నారు. నల్ల పోచమ్మ జాతర కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా గ్రామ సంస్కృతి, సంప్రదాయం, సామాజిక ఐక్యతను ప్రతిబింబించే మహోత్సవంగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు.


జాతర సమీపిస్తుండటంతో తిమ్మక్‌పల్లి గ్రామం మొత్తం భక్తి శోభతో కళకళలాడుతోంది.

# పోచారం ప్రాజెక్ట్ ను సందర్శించిన గోదావరి నది బోర్డు చైర్మన్

**నాగిరెడ్డిపేట,ఏప్రిల్3(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్ట్ ను ఆదివారం గోదావరి నది జలాల బోర్డు చైర్మన్ పద్మ దోర్జె గ్యాంభా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పోచారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం,ఇన్ ఫ్లో,అవుట్ ఫ్లో వివరాలను ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లను అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరం కురిసిన భారీ వర్షానికి సైతం తట్టుకొని ప్రాజెక్ట్ బాహుబలిగా నిలబడిందని, ఈ జలాశయం నిజాం ప్రభు కాలంలో నిర్మించారని,వారికి వివరించారు.అలాగే పోచారం ప్రాజెక్టు ఆయా కట్టు రైతులతో మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణంకు ముందు ఆయకట్టు రైతుల పరిస్థితి ఎలా ఉండేదని,ఇప్పుడు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.ఆయకట్టు కింద రైతులు పంట మార్పిడి చేయకుండా నీటిపై ఆధారపడిన వరి పంటను మాత్రమే పండిస్తున్నారని,రైతులు ఒకే వరి పంటపై మొగ్గు





చూపద్దని, ఆరుతడి పంటలను పండించాలని, పంటల దిగుబడి కూడా అధికంగా వస్తుందని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు.అనంతరం ప్రాజెక్ట్ ఆయకట్టు కింద చేరువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ కింద 13 గొలుసు కట్టు చెరువులు ఉన్నాయని, డిఈ వివరించారు.వాటిలో ఒకటైన జగ్గయ్య చెరువును వారు సందర్శించి పరిశీలించారు. ఈ నీటి ద్వారా ఒక చెరువు తర్వాత మరొక చెరువు నిండుకుంటుందని వారికి డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు.ఆయన వెంట గోదావరి నది బోర్డు ఈఈ వేణుగోపాల్,నీటి పారుదల శాఖ డిఈ వెంకటేశ్వర్లు,ఏఈ అక్షయ్,పోచారం గ్రామా సర్పంచ్ సంజీవరావు, ప్రాజెక్ట్ సిబ్బంది,ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిక్కనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మిస్సింగ్ రాజంపేటలో హత్య

నిందితులను పట్టుకుని కేసును వేగంగా ఛేదించిన పోలీసులు
ఇద్దరు కూలీ కార్మికులు ముందస్తు కుట్రతో దోపిడీ, హత్య
నిందితులను అరెస్ట్ చేసి సొత్తు స్వాధీనం చేసుకున్న బిక్కనూరు పోలీసులు -
భిక్కనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్

**కామారెడ్డి ప్రతినిధి మే 03. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీసుల నిరంతర అప్రమత్తత మరియు బాధ్యతాయుతమైన పనితీరు మరోసారి రుజువైంది. భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న 83 ఏళ్ల వృద్ధురాలి అదృశ్యం, హత్య కేసును పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, దిశానిర్దేశంలో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను కటకటాల్లోకి పంపడం జరిగింది. ఈ సంఘటన నేరస్థులకు చట్టం ఎంత కఠినంగా ఉంటుందో హెచ్చరిస్తూనే, మరోవైపు ప్రజలకు అప్రమత్తతపై ఒక బలమైన సందేశాన్ని ఇస్తోంది. అపరిచితులను గుడ్డిగా నమ్మడం, ఒంటరి ప్రయాణాల పట్ల నిర్లక్ష్యం ఎంత ప్రమాదకరమో ఈ ఘటన స్పష్టం చేస్తోంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరికైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తమ భద్రతను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన 83 ఏళ్ల వృద్ధ మహిళ సుశీల భర్త, ఎర్రమల్లయ్య) గత నెలలో కాచాపూర్ గ్రామంలోని తన కూతురు ఇంటికి వచ్చి,



29.04.2026న స్వగ్రామానికి బయలుదేరి ఇంటికి చేరలేదు. దీంతో 01.05.2026న బాధితురాలి కొడుకు తోతళ్ల మల్లయ్య భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కామారెడ్డి ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు భిక్నూర్ సిఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజ్‌ను విశ్లేషించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రాజంపేట బస్టాండ్ వద్ద మేడిని బసవయ్య (46 సంవత్సరాలు, కూలీ) మరియు బుక్యా బూల (27 సంవత్సరాలు, కూలీ) అనే ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది. కేసు వివరాలలోకి వెళ్తే, విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం నిందితులు ఇద్దరూ మద్యం అలవాటుతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ముందస్తుగా కుట్ర పన్నారు. రాజంపేటకు వచ్చే ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి వద్ద ఉన్న బంగారం, డబ్బును దోచుకోవడం, అవసరమైతే హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. తేదీ 29.04.2026న



సాయంత్రం సమయంలో, రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఒక వృద్ధ మహిళను బుక్యా బూల గమనించింది. ఆమె చేతికి వెండి కడాలు ఉన్నట్లు గుర్తించి, ఆమెను మాటల్లో పెట్టి కల్లు దుకాణానికి తీసుకెళ్లి బలవంతంగా కల్లు తాగించింది.

తర్వాత బుక్యా బూల మేడిని బసవయ్యకు సమాచారం అందించగా, అతను ఆ మహిళను తన పొలం వద్దకు తీసుకురమ్మని సూచించాడు. పథకం ప్రకారం ఇద్దరూ కలిసి కల్లు మత్తులో ఉన్న ఆ వృద్ధ మహిళ చేతులపై ఉన్న వెండి కడాలను తీసుకున్నారు. మిగిలిన కడాలను తీసే అవకాశం లేకపోవడంతో, ఎవరైనా గమనిస్తారనే భయంతో మత్తులో ఉన్న ఆ మహిళను సమీపంలోని ఎండిపోయిన బావిలోకి నెట్టి హత్య చేశారు. హత్య అనంతరం దోచుకున్న వెండి కడాలను నిందితులు పొలంలో దాచిపెట్టారు. తర్వాత తమ తమ ఇళ్లకు వెళ్లిపోయారు.

నిందితుల వివరాలు:
1.మేడిని బసవయ్య తండ్రి రాజయ్య, వయస్సు: 53 సం, నివాసం: రాజంపేట మండలం ఆ గ్రామం, కామారెడ్డి జిల్లా.
2.బుక్యా బూల భర్త, ప్రవీణ్, వయస్సు: 27 సం, నివాసం: షేర్ శంకర్ తాండ గ్రామం, రాజంపేట మండలం
నిందితుల వద్ద నుండి వెండి కడాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రిమాండ్‌కు పంపడం జరిగింది.

## గాంధారిలో వైభవంగా శివభక్త మార్కండేయునికి లక్ష పుష్పార్చన





**గాంధారి, మే 03 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో శివభక్త మార్కండేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా లక్ష పుష్పార్చన మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తితో ముక్తి పొందాలని బస్వాలింగ, రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు.పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్కండేయ స్వామికి లక్ష పుష్పార్చన, 365 లీటర్ల గోక్షీరాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, మహా మంగళహారతి, మంత్రపుష్పం, శివకళ్యాణ మహోత్సవం వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఇదిలా ఉండగా మహిళా భక్తులు సంఘ భవనం నుంచి కలశాలను నెత్తిపై మోసుకుంటూ సుమారు 2 కిలోమీటర్ల దూరం పాదయాత్రగా శోభాయాత్రగా మార్కండేయ స్వామి దేవాలయం వరకు చేరుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రాజులు, మండల అధ్యక్షుడు గుంటుకు అశోక్, పట్టణ అధ్యక్షుడు క్యాతం కృష్ణ, ఉపాధ్యక్షుడు సామల రాజు, కార్యదర్శి సామల విజయ్, కోశాధికారి తాటిపాముల శివతో పాటు సంఘ సభ్యులు ప్రభు, మహేష్, శేఖర్, నారాయణ, సాయిలు, నర్సింలు, తలకొక్కుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరి హాజరు కావాలి -తహశీల్దార్ రేణుక చౌహాన్

**గాంధారి, మే 03 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న 'ప్రజావాణి' కార్యక్రమానికి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తహశీల్దార్ రేణుక చౌహాన్ ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను స్వీకరించి, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజల



సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందులో అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు.ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ఆయా శాఖల అధికారులకు అందజేయాలని, అధికారులు వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించబడనుండగా, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను తెలియజేయాలని తహశీల్దార్ కోరారు.

## స్మశాన అభివృద్ధికి సదర్ సంఘం సమావేశం ఏర్పాటు

టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి మే 03. (ప్రజాజ్యోతి)** ఆదివారం కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన స్మశాన అభివృద్ధికి సదర్ సంఘం సమావేశం ఏర్పాటు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, వివిధ కుల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలోని శిథిలవ్యవస్థలో ఉన్న వైకుంఠ దామాల అభివృద్ధి పునరుద్ధకే చేపట్టాల్సిన అవసరం ఉందని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు పార్టీల కుల సంఘాలకు అతీతంగా స్మశాన వాటిక అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ముందుకు వచ్చిన ప్రముఖ వ్యాపారవేత తిమ్మయ్య గారి సుభాష్ ని అభినందిస్తున్నామని సేవా కార్యక్రమంలో ముందుకు రావడం సంతోషంగా ఉందని ఆయన ఆధ్వర్యంలో స్మశాన వాటికలకు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని సదర్ సంఘం సభ్యులతోసమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి కులాల సంఘం అధ్యక్షులు, చింతల రమేష్, అశోక్ యాదవ్, రాజు గౌడ్, అన్నారం మోహన్ రెడ్డి, భూమేష్, కురుప మహేందర్, కొండ నారాయణ, బెజ్జని సుదర్శన్, మన కంటి శ్రీనివాస్,నర్సల్లా మహేష్, సాయికుమార్, గుమ్మల వారి రవి, కూటాడి అంజయ్య, కపిల ప్రభాకర్, మౌరపు సంజీవ్, అర్జున్ రావు, వడ్డే సుదర్శన్, రాజు, నరేష్, సంతోష్, చేవెళ్ల రాజు, పుల్లూరి సతీష్, రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, మల్లేష్ మోహన్, పైడి రామ్ రెడ్డి, మారుతి, ఉన్నారు

## అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది





**కామారెడ్డి ప్రతినిధి మే 03. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్ పాత బస్టాండ్ ప్రాంతంలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన ఈ ప్రమాదంలో సుమారు 18 పండ్ల దుకాణాలు, పాన్ షాపులు మరియు టీ దుకాణాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వ్యాపారులు తమ ఆస్తులను కాపాడుకునేలోపే భారీ నష్టం వాటిల్లింది.ఈ ఘటన విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కుమారుడు, రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఆయనతో పాటు డిసిసి మాజీ అధ్యక్షుడు కైలా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, ఇప్ప శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడిన మహమ్మద్ ఇలియాస్, జరిగిన నష్టాన్ని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువెళ్లి, బాధితులకు ప్రభుత్వం ద్వారా తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదంలో ఆస్తి కోల్పోయిన వ్యాపారులను ఆదుకోవడానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనతో పాత బస్టాండ్ ప్రాంతంలో ఆర్థికంగా ఆధారపడిన పలువురు చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తరపున బాధితులకు నష్టపరిహారం అందెల కృషి చేస్తామన్నారు.

## రాజంపేటలో కాంగ్రెస్ సంబరాలు



**రాజంపేట మే 3 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా అంకం కృష్ణరావు ఎంపిక చేయడం పట్ల టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కృష్ణారావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన అధిష్టాన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం అందర్నీ కలుపుకొని రానున్న రోజుల్లో బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వీరన్న పటేల్, ఇట్టం డా ' పెద్ద సిద్ధిరాములు,మాజీ మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బాలకిషన్, నాయకులు ఆముదా నాగరాజు, సాయిబాబా పటేల్, శ్రీరామ్ సురేష్, బెస్త చంద్రం, మేకల నరసింహులు, శివకుమార్, గరుగుల బాబు, షాదుల్, షకీల్, తదితరులు ఉన్నారు

# కామారెడ్డి రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ధర్మగోని రాజగౌడ్ నియామకం

**కామారెడ్డి రూరల్ మే 3 ప్రజా జ్యోతి** పార్టీ బలోపేతానికి కీలక అడుగు కామారెడ్డి రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ధర్మగోని రాజగౌడ్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అధికారికంగా ప్రకటించగా, పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమైంది. రూరల్ మండల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించడం వంటి లక్ష్యాలతో ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నియామకాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహేష్ కుమార్ మాట్లాడుతూ, ధర్మగోని రాజగౌడ్ పార్టీ పట్ల విశ్వాసం, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల అంకితభావం కలిగిన నాయకుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో కామారెడ్డి రూరల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టం అవుతుందని, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలు వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ధర్మగోని రాజగౌడ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం గ్రామం గ్రామం తిరిగి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ విధానాలను ప్రజలకు చేరవేసి, ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి పూర్తి స్థాయిలో అందిస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ధర్మగోని రాజగౌడ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా అభినందించారు. ఆయన నియామకంతో మండలంలోని పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామీణ స్థాయిలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ధర్మగోని రాజగౌడ్ నియామకం కామారెడ్డి రూరల్ కాంగ్రెస్ పార్టీలో నూతన శక్తిని నింపుతూ, పార్టీ భవిష్యత్ కార్యాచరణకు బలమైన పునాది వేస్తుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.



# సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### గర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

కామారెడ్డి రూరల్ మే 3 ప్రజా జ్యోతి పాల్గొన్న కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ చింతాల దివ్య రవి తేజ గౌడ్ పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మించబడిన గృహాల్లో లబ్ధిదారులు గృహప్రవేశం చేయడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. నూతన గృహాల్లో అడుగుపెట్టిన కుటుంబాల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. గ్రామమంతా పండుగ వాతావరణంలో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ పరమావధి అని అన్నారు. ప్రతి పేద కుటుంబం గౌరవప్రదమైన నివాసంలో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతాల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. గూడెం గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నాయకులు



లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇళ్లలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. గృహప్రవేశం సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువస్తున్న పథకమిదేనని అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సురక్షితమైన నివాసం లభించడం గ్రామీణ అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గర్గుల్ గ్రామంలో నిర్వహించిన ఈ గృహప్రవేశ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతను, అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తూ ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది.

# గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**పాల్గొన్న కామారెడ్డి మండలం అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ యాదగిరి గౌడ్**

**కామారెడ్డి రూరల్ మే 3 ప్రజా జ్యోతి** పేదల జీవితాల్లో సంతోషాల వెలుగులు నింపుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా, ప్రజల హర్షధ్వానాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ప్రభుత్వం పేద కుటుంబాల కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మించబడిన గృహాల్లో లబ్ధిదారులు గృహప్రవేశం చేయడం గ్రామంలో ఆనందోత్సాహాలను నింపింది. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూసిన కుటుంబాలకు ఈ గృహాలు అందడం ద్వారా వారి కలలు సాకారం కావడంతో గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం సురక్షితమైన నివాసంలో జీవించాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా



చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గూడెం గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం గ్రామ ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శంకర్ గౌడ్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతాల దివ్య రవితేజ గౌడ్, కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో



పాల్గొన్న నాయకులు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇళ్లలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గృహప్రవేశం సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పేదల జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో మేలుచేస్తోందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమం సమానంగా అందుతున్నాయనే విషయానికి ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు. గూడెం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ప్రజా సంక్షేమానికి, గ్రామాభివృద్ధికి ప్రతీకగా నిలిచి గ్రామ ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

## ధర్మారావుపేట్ ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత

**ప్రతిభావంతుల విద్యార్థులు, తల్లిదండ్రులకు సన్మానం**

**గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్ చేత శాలువాలతో సత్కారం**

**సదాశివనగర్, మే 03 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశిష్ట ఫలితాలు నమోదు చేయడంతో, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్ ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శాలువాలు, మెమెంటోలు అందజేసి అభినందించిన సర్పంచ్ షేక్ ఉమర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు సాధించిన ఫలితాలు వారి శ్రమకు నిదర్శనమని, ఈ విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల నిరంతర శ్రమ, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల క్రమశిక్షణ ప్రధాన కారణాలని తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక విద్యా ప్రణాళికలు అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ఏం ఈ ఓ యూసేఫ్ కృష్ణకర్ నరేందర్ జైపాల్ రెడ్డి దయానంద్ స్వామి అన్వర్ చిన్నయ రాజు శ్రీనివాస్ జాస్మిన్ విజయ శ్రీ సుకునా గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల




ప్రతిభను గుర్తించి సన్మానించడం ద్వారా గ్రామంలో విద్య పట్ల అవగాహన పెంపొందుతుందని, ఇతర విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తి పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ధర్మారావుపేట్ గ్రామంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం విద్యకు గ్రామం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన ప్రోత్సాహంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మర్ పల్లి లో రేపటి నుండి 'రైతు వారోత్సవాలు'

**వానాకాలం సాగుపై వేదికలో అవగాహన**

**మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ**

**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి )మే 03:** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కమ్మర్ పల్లి మండల కేంద్రం లోని రైతు వేదిక లో సోమవారం నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా, మొదటి రోజైన సోమవారం మండలంలోని అందరు రైతులకు ప్రత్యేక రైతు సభలు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సభలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరై రైతులకు కీలక సూచనలు చేయనున్నారు. ముఖ్యంగా రాబోయే వానాకాలం సీజన్‌కు సమాయత్తం కావడం, నేల ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల యాజమాన్యం చేపట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. అలాగే ప్రస్తుతం మార్కెట్‌లో వినియోగదారులు ఆసక్తి చూపుతున్న సన్న వరి రకాల సాగు లాభాలు, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత గురించి వివరించనున్నారు. ఈ వారోత్సవాల్లో మండలంలోని రైతులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు.

## బోధన్ ఆత్మ ప్రమాదంలో ఉంది వంద స్తంభాల గుడిపై ఉదయ్ కుమార్ మహారాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.




**ప్రజా జ్యోతి. బోధన్. మే.3...** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని భీముని బస్తీలో నిర్వహించిన హిందూ సమ్మేళనం ఆధ్యాత్మికం చైతన్యంతో వెలివేరిసింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మల్లారం శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ యోగాధారణ ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ మహారాజ్ మాట్లాడుతూ హిందువులందరూ ఐక్యమత్యంతో ఉండాలని సనాతన ధర్మాన్ని రక్షించుకుంటూ బలమైన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బోధన్ ఆత్మ వంటి 100 స్తంభాల గుడి పునర్నిర్మానానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని మతమార్పిడులు లవ్ జిహాద్ వంటి సామాజిక సవాళ్లపై అప్రమత్తంగా ఉండాలని ప్రసంగించారు సుమారు 2000 మందికి పైగా భక్తులు భారీ సంఖ్యలో తాళి రావడంతో ఈ సమ్మేళనం పట్టణంలో చర్చ నీ అంశంగా మారింది ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా విజయవంతం చేసిన నిర్వాహకులు వక్తలు ప్రజలకు ప్రత్యేకంగా అభినందించారు హిందూ ధర్మాన్ని ఎవరు మనకూడదని అలాగే ప్రతి ఒక్కరు కూడా తమ వంతు బాధ్యత గా తీసుకొని 100 స్తంభాల గుడి కి పూర్వ వైభవం తీసుకురావాలని అన్నారు

## అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవం



**ముప్కాల్ ( ప్రజా జ్యోతి ) మే 3:** ముప్కాల్: మండల కేంద్రంలోని దూలగుట్ట వద్దగల శుక్రవారం అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినట్టు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈనెల 4 నుండి 6వ తారీకు వరకు ఉత్సవ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన, అన్నదానం చేపడం జరుగుతుందని అన్నారు.

## రాజంపేటలో వృద్ధ మహిళ హత్య కేసు ఛేదనం ఇద్దరు అరెస్ట్

**దోపిడీ కోసం ముందస్తు కుట్ర**

**మద్యం మత్తులోకి దించి దారుణం**

**వెండి కడాలు దోచుకుని హత్య**

**ఎండిన బావిలోకి నెట్టి మృతి**

**నిందితులు అరెస్ట్, నగలు స్వాధీనం**



**రాజంపేట మే 3 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో ఒంటరి వృద్ధ మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి దోచుకున్న వెండి కడాలను స్వాధీనం చేసుకున్నారు. నిజాంపేట్ మండలానికి చెందిన తొత్తుల సుశీల (83) ఈ నెల 1న అదృశ్యమైనట్లు బిక్కనూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా ఆమె చివరిసారిగా రాజంపేట గ్రామంలోని ఆసుపత్రి వద్ద కనిపించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో రాజంపేట మండలానికి చెందిన మేడిని బసవయ్య (46), షేర్ శంకర్ తండాకు చెందిన బుక్యా బాల (31) అనే ఇద్దరు కూలీ కార్మికులు ఆమెను లక్ష్యంగా చేసుకుని దోపిడీ చేయాలని పథకం రచించారు. మాయమాటలు చెప్పి ఆమెను కల్లు దుకాణం, వైన్స్ షాప్‌కు తీసుకెళ్లి మద్యం తాగించారు. తరువాత బసవయ్య పొలం వద్దకు తీసుకెళ్లి, మత్తులో ఉన్న సమయంలో ఆమె చేతులపై ఉన్న వెండి కడాలను లాక్కొన్నారు. మిగిలిన కడాలను తీసే అవకాశం లేకపోవడంతో, ఎవరైనా గమనిస్తారనే భయంతో సమీపంలోని ఎండిపోయిన బావిలోకి నెట్టి హత్య చేశారు. నేరం అనంతరం వెండి కడాలను తమ పొలంలో దాచిపెట్టారు. పోలీసులు సాంకేతిక, భౌతిక ఆధారాలతో దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసి, వెండి కడాలను స్వాధీనం చేసుకున్నట్లు బిక్కనూర్ సీఐ సంపత్ కుమార్ తెలిపారు.

# రైతంగా పోరాట నాయకుడు అమరుడు కామ్రేడ్ రాజేందర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం

సిపిఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ లిరాష్ట్ర నాయకులు పి రామకృష్ణ

**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 3** రైతంగా పోరాట నాయకుడు అమరుడు కామ్రేడ్ రాజేందర్ స్ఫూర్తిని కొనసాగిద్దామని, సిపిఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ అన్నారు. సిరికొండ మండలం లోని హుస్సేన్ నగర్ లో సిపిఐ(ఎం. ఎల్) మాస్ ఆధ్వర్యంలో 5వ, వర్ధంతి ని ఆదివారం నాడు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు బి దేవారంలు మాట్లాడుతు: కామ్రేడ్ మూలుగు రాజేందర్ 20ఏళ్ళు గా విప్లవిద్యమం లో కృషి చేశాడు అన్నారు. విద్యార్థి దశ నుండి విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులై ఆయన పని చేశారన్నారు . మొదట పిడిఎస్ యూలో విద్యార్థి నాయకుడిగా పని చేశాడు అని అన్నారు. బీడీకార్మికోద్యమంలో కూడా పని చేసి, రైతుసంఘం లో ప్రధాన భూమిక పోసించారు అన్నారు. సిరికొండ మండలం తొ పాటు జిల్లలో జరిగిన భూ పోరాటల్లో కీలకం గా పని చేశారు అన్నారు. మొండి వాడిగా ఉంటూ ఉద్యమాలు చేసినటువంటి మహానాయకుడు అన్నారు. నీటిలో చేపలాగా ప్రజల్లో కలిసి పని చేసాడు అన్నారు.సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్ అధ్యక్షత వహించగా, కార్యక్రమం లో జిల్లా నాయకులు బి దేవారం, వి సత్తేవ్వ, డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, బి బాబన్న, ఎం సాయరెడ్డి, బి కిశోర్ మండల నాయకులు ఎం లింబాద్రి ఎస్ కిశోర్, ఆర్ పుష్పలత, ఆర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వస్త్రాలంకరణ మహోత్సవనికి విచ్చేసిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, సిరికొండ ప్రెస్ క్లబ్ సభ్యులు



**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 3** సిరికొండ మండలంలోని ప్రజా శంఖారావం మండల రిపోర్టర్ ఆర్ సి రెడ్డి - సుధా రెడ్డి గారు చిన్నారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఎం.ఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర బిన్ హదన్ మరియు సిరికొండ ప్రెస్ క్లబ్ సభ్యులు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు హాజరై చిన్నారులు నిండు నూరేళు సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి



**నిజామాబాదు ( ప్రజా జ్యోతి)మే** 3 నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ఆదివారం నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలకు హాజరయ్యారు. నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్ తండా కు చెందిన రావుజి నాయక్ నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యేగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి సరదాగా ముచ్చటించారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.

**వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే**

నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన చిన్న ముద్దంగుల హన్మయ్య కూతురు వివాహం శ్రీ అర్వపల్లి పురుషోత్తం గుప్తా కళ్యాణ మండపంలో నిర్వహించగా ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చేశారు

## బోధన్ గోశాలలో భారీ అగ్నిప్రమాదం రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది..



**ప్రజా జ్యోతి బోధన్ మే 3..** నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఏక చక్రేశ్వర గోశాలలో ఆదివారం సాయంత్రం సుమారు 6. గంటల 20 నిమిషాలకు భారీ అగ్ని ప్రమాదం జరిగింది ఆవరణలో విలువ ఉంచిన గడ్డి కుప్పలు పూర్తిగా మంటల్లో దద్దమ్మయ్యాయి సమాచారం అందుకున్న అగ్నిమాపక పోలీసు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని మంటను ఆర్ పే ప్రయత్నం చేపట్టారు సమయానికి నిర్వాహకులు అప్రమత్తమై గోవులను బయటకు పంపించడంతో మూగజీవాల ప్రాణాలు కాపాడినట్లుంది ప్రణప్రాయం నుంచి బయటపడ్డాయి ఈ ప్రమాదానికి గల కారణాలు మరియు నష్టం వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## బోధనలో పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీజీపీ..



**ప్రజా జ్యోతి బోధన్ మే 3..** నిజాంబాద్ జిల్లా అడిషనల్ డీజీపీ శుభం ప్రకాష్ బోధన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తను చేశారు ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ ఆయనకు స్వాగతం పలికారు పట్టణంలోని కొన్ని ప్రాంతాలను డిజిపి పరిశీలించారు బోధనలో పోలీస్ శాఖ పనితీరు భద్రత ఏర్పాట్లపై తదితర అంశాలపై అయన సమీక్షించారు డిజిపి వెంట. బోధన్ ఎసిపి శ్రీనివాస్ బోధన్ టౌన్ ఎస్హెచ్ఓ వెంకటనారాయణ రూరల్ ఎస్హెచ్ఓ విజయ్ బాబు ఎస్సైలు పోలీస్ శాఖ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు

## సిరికొండ మండల కేంద్రంలో కొమరవెల్లి మల్లన్న ఆటోమొబైల్ షాపు ప్రారంభం



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే 3** సిరికొండ మండల కేంద్రంలో కొమరవెల్లి మల్లన్న ఆటోమొబైల్ షాపును రావట్ల సర్పంచ్ రాజకుమార్, అరవిందు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వాహనదారులకు అవసరమైన అన్ని రకాల స్పేర్ పార్ట్స్ మరియు ఇంజన్ ఆయిల్ ఎక్కడ సరసమైన ధరకే లభిస్తాయి అని తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో స్థానికులు మరియు వాహనదారులు పాల్గొన్నారు

## మే డే సందర్భంగా చెక్కి క్యాంపు హమాలీల జెండా ఎగరవేసిన ఎస్హెచ్ఓ వెంకటనారాయణ...





**ప్రజా జ్యోతి బోధన్ మే. 3..** బోధన్ పట్టణంలోని చేక్కి క్యాంప్ గ్రామంలో మే డే సందర్భంగా హమాలీలు ఎర్రజెండా ఎగరవేయడం జరిగింది ఎండలు బాగా పెరిగాయి ప్రతిరోజు 10. గంటల తర్వాత ఎవరు పని నిమిత్తం అత్యవసరం అయితే తప్ప బయటఎండలు బాగా తీవ్రంగా మండుతున్నాయి కాబట్టి నిత్యం పనిచేసే కూలీలు చాలా జాగ్రత్తలు పాటించాలని అలాగే ఎండ తీవ్రత వలన చాలామందికి వడదెబ్బ తగిలి అవకాశం ఉందని బోధన్ టౌన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ తెలిపారు అనంతరం హమాలీల అధ్యక్షుడు సిఐ హమాలీలకు సన్మానం చేయడం అనంతరం స్వీట్స్ పంచుకోవడం అనంతరం టౌన్ ఎస్ హెచ్ కూడా సన్మానం చేయడం జరిగింది తో గ్రామంలో హమాలీల జెండాను ఎగరవేయడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ వెంకట్ నారాయణ హమాలీలతో కలిసిమెలిసి స్వీట్ మిఠాయిలు తినిపించడం అలాగే పిలవగానే మా కార్యక్రమానికి వచ్చిన వెంకటనారాయణ గారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు

## రీజినల్ స్థాయి మేజర్ లీగ్ బేస్ బాల్ పోటీలకు సత్యశోధక్ జట్టు ఎంపిక.



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే 3** సిరికొండ మండలంలోని సత్యశోధకు పాఠశాల విద్యార్థులు బేస్ బాల్ పోటీలకు ఎంపిక ఈ నెల 4 నుండి 6 వరకు (సోమవారం నుండి బుధవారం) మహారాష్ట్రలోని కోపర్గావ్ లో జరిగే మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం. యల్. బి.) ఇండియా-2026 కప్ అండర్ 13 రీజినల్ స్థాయి పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. సత్యశోధక్ పాఠశాల జట్టులో బి. హర్షిత్, కె. అజయ్, యస్. సాత్విక్, ఆర్. నరేంద్ర, జి. విశాల్, సిచ్. శ్రీహిత్ రెడ్డి, బి. సాత్విక్ ,డి. రిశ్వంత్, జి. శరత్ చంద్ర, యస్. స్నేహిత్, డి. శ్రీకాంత్, డి. అన్వేష్ లు సభ్యులుగా కోచ్, మేనేజర్లుగా బాధవత్ సంతోష్, ఒరగంటి అంకిత్ వ్యవహారిస్తున్నారు . ఆదివారం కోపర్గావ్ రీజినల్ స్థాయికి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించడమైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో మెలకువలను పాటిస్తూ ఉత్తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి విజయం సాధించుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, జట్టు కోచ్, మేనేజర్లు సంతోష్, అంకిత్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైడర్ లోడుతో ప్రమాదకరంగా దూసుకెళ్తున్న ట్రాక్టర్లు... స్పందించని అధికారులు



**ఇందల్వాయి, మే 03(ప్రజా జ్యోతి ):** నిబంధనలకు విరుద్ధంగా సామర్థ్యానికి మించి లోడుతో ప్రయాణిస్తున్న ట్రాక్టర్లు. ప్రమాదాల భయం: అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం వల్ల స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ముప్పు అధికారుల మౌనం ఎందుకు?

సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై వ్యక్తమవుతున్న ఆగ్రహం. ?ఇందల్వాయి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల వ్యవహారంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించిన లోడుతో తిరుగుతున్న ఈ వాహనాల వల్ల నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అయినా, అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ?రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా హైడర్లు, ఇతర సామగ్రిని అధిక మొత్తంలో తరలిస్తున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఈ వాహనాలు అదుపుతప్పి పడిపోయే ప్రమాదం ఉండటంతో పాదచారులు, ఇతర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ?అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల వల్ల రోడ్లు సైతం దెబ్బతింటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

## సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే.** 3 ఇందల్వాయి మండల కేంద్రంలోని సూర్య నాయక్ కు చెందిన సూపర్ మార్కెట్ను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త స్వయంకృషితో ఎదగాలని సూచించారు. మీ సామర్థ్యాన్ని మీరు గుర్తించి దాని అభివృద్ధి చేసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామని ఆయన అన్నారు. కష్టపడి పని చేస్తే ప్రతి ఒక్కరికి అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తింపు తీసుకురావాలని ప్రతి ఒక్కరిని కోరారు. ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ముందు ఉండాలంటే అందరూ కలిసి పని చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ గంగారం తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ సంగీత దిలీప్ తిరుమల్ పల్లి సర్పంచ్ కిషన్ పార్టీ తండా సర్పంచ్ గంగారం ఇందల్వాయి సర్పంచ్ గంగమని గంగారం కాంగ్రెస్ నాయకులు లీడర్లు పాల్గొన్నారు

# కొరత లేదంటూనే బ్లాక్?

**కరీంనగర్ :** పశ్చిమాసియా యుద్ధం పేరుతో గ్యాస్ సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ ప్రజలపై పెనుభారం మోపుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే మోదీ బాదుడుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏకంగా ప్రతినెలా రూ.50 కోట్ల భారం మోయాల్సి వస్తోంది. ఈ విషయంలో కేంద్రం చెబుతున్న మాటలకు, పెంచుతున్న ధరలకు ఏమాత్రం పొంతన ఉండడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహావసరాల సిలిండర్లపై ఇటీవల పెంచిన ధరలతో ఇప్పటికే నెలకు దాదాపు రూ.10 కోట్ల భారం మోస్తుండగా, తాజాగా పెరిగిన కమర్షియల్ సిలిండర్ ధరలు వ్యాపారులకు శరాఘాతంగా మారాయి. కేవలం ఐదు నెలల్లో ఆరు సార్లు పెరగడం ఒక ఎత్తయితే.. 2025 డిసెంబర్‌తో పోల్చి చూస్తే కమర్షియల్ సిలిండర్ ధర అమాంతం రూ.1513 పెరిగింది. ఈ పెంపు వల్ల ఇక నుంచి ప్రతినెలా దాదాపు రూ.40 కోట్ల అదనపు భారం వ్యాపార రంగాలపై పడనున్నది. ఈ భారాన్ని తిరిగి ప్రజలపై వేయడానికి ఆయా హోటళ్లు రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. త్వరలోనే డొమెస్టిక్ ధరలు కూడా భారీగా పెరుగుతాయన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమాసియా యుద్ధం పేరుతో గత మార్చిలో గృహావసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.60 పెంచిన విషయం తెలిసిందే. అయితే, ఆ తదుపరి కూడా మరోసారి డొమెస్టిక్ సిలిండర్ల ధరలు పెంచే దిశగా కేంద్రం ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే.. ఐదు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెంచకుండా ఆపినట్టు తెలుస్తోంది. డొమెస్టిక్ సిలిండర్లపై గ్యాస్ ధరలు పెంచబోమంటూ కేంద్రం ప్రకటనలు ఇస్తున్నా నమ్మశక్యంగా లేవన్న విమర్శలు వస్తున్నాయి. గత మార్చిలో రూ.60 పెంపునకు ముందు కూడా ఇదే విషయం చెప్పింది. కానీ, రాత్రికి రాత్రే అమాంతంగా పెంచింది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం 10,87,360 కనెక్షన్లు ఉన్నాయి. గృహ వినియోగానికి 14.2 కిలోల సిలిండర్ ధర రూ.925 ఉండగా పెంచిన రూ.60తో కలిపి చూస్తే ఆ ధర రూ.985కి చేరింది. నెలకు ఒక సిలిండర్ చొప్పున బుక్ చేసుకున్నా.. పెరిగిన ధరల ప్రకారం ప్రజలపై నెలకు దాదాపు రూ.9 కోట్ల నుంచి రూ.10 కోట్ల భారం పడుతుంది. అయితే, ఇది ఇక్కడితో ఆగే పరిస్థితి లేదని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా యుద్ధం పూర్తిగా సమసిపోలేదని, అది ఏ రూపంలో అయినా ఉండొచ్చన్న వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లోనూ ఎన్నికలు పూర్తయ్యాయి. వాటి ఫలితాలు ఈనెల 4న వెలువడనున్నాయి. ఫలితాలు ఎలా ఉన్నా.. ఆ తదుపరి డొమెస్టిక్ రేట్లు పెరుగుతాయన్న చర్చ ప్రస్తుతం జరుగుతోంది.

**కమర్షియల్‌పై నెలకు రూ.40 కోట్ల భారం**

ఇప్పుడు కమర్షియల్ సిలిండర్ పేరు చెబితే.. వ్యాపారులు బెదిరిపోతున్నారు. ఇంత రేట్లు పెరిగినా సజావుగా లభ్యం కావడం లేదు. అంతా బ్లాక్‌మార్కెట్‌కు తరలుతున్నాయి.



పెరిగిన భారమే భరించలేని పరిస్థితుల్లో ఉంటే.. ఇక మళ్లీ బ్లాక్‌లో ఒక్కో సిలిండర్‌పై రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకు అదనపు భారం భరించాల్సి వస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి 2025 డిసెంబర్ 1 నాటికి 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.1801.50గా ఉంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కేంద్రం ఆరు సార్లు ఇబ్బడి ముబ్బడిగా ధరలు పెంచింది. 2025 డిసెంబర్‌కు నేటి ధరకు తాజాగా, పెరిగిన రూ.993ను కలుపుకొని మొత్తంగా రూ.1513 పెరగగా, ఒక్కో కమర్షియల్ సిలిండర్ ధర రూ.3,314కు చేరింది. ఉమ్మడి జిల్లాలో 2,62,936 కమర్షియల్ కనెక్షన్లు ఉండగా, తాజాగా ఒక్కో సిలిండర్‌పై పెంచిన భారాన్ని పరిగణలోకి తీసుకొని చూస్తే నెలకు ఒక్కటి బుక్ చేసినా ప్రతినెలా రూ.50 కోట్ల అదనపు భారం పడనుంది. ఈ వ్యవస్థ ఇక్కడితో ఆగడం లేదు. ఇంత పెద్ద మొత్తంలో ధరలు పెంచినా.. డిమాండ్ మేరకు కమర్షియల్ సిలిండర్లు సరఫరా కావడం లేదు. కారణం ఏమిటంటే.. బ్లాక్‌కు తరలుతున్నాయి. అక్కడ ఉన్న ధరపై అదనంగా రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకు చెల్లిస్తేనే లభ్యమవుతున్నాయి. ప్రభుత్వం అధికారికంగా పెంచిన రేట్లు ఒకవైపు.. బ్లాక్ మార్కెట్‌లో దోచుకుంటున్నతీరు మరోవైపు కలిపి ప్రస్తుతం వ్యాపార రంగాలకు తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తోంది. గత జనవరి నుంచి ఏప్రిల్ చివరి వరకు రూ.200 నుంచి రూ.300 వరకు పెంచుతూ వచ్చిన కేంద్రం మే 1న మాత్రం ఏకంగా ఒక్కో సిలిండర్‌పై రూ.993 పెంచడం పెద్ద గుది బండగా మారింది. పెరుగుతున్న కమర్షియల్ ధరలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే పలు రకాల ఫుడ్‌ఐటమ్స్‌పై ధరలు పెంచిన రెస్టారెంట్లు, హోటల్ నిర్వాహకులు ఇప్పుడు మరింత పెంచే దిశగా చూస్తున్నారు. ధరలు పెంచకుండా భారాన్నిమోసే పరిస్థితి తమకు లేదంటున్నారు. ప్రధానంగా చిరు వ్యాపారులపై ఈ ప్రభావం తీవ్రంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది.

**పొంతన లేని మాటలు**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం మనపై పడకుండా చూసుకుంటున్నామని, గ్యాస్, పెట్రోలు ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని మోదీ సర్కారు పదే పదే చెబుతూ వచ్చింది. కానీ, ఆచరణలో చూస్తే మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే గృహావసరాలకు సంబంధించిన ఒక్కో సిలిండర్‌పై రూ.60 పెంచిన కేంద్రం మరింత పెంచే దిశగా ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. రూ.60 పెరిగిన తర్వాత కూడా గ్యాస్ సరఫరాపై ఆంక్షలు మాత్రం తొలగలేదు. డిమాండ్ మేరకు సరఫరా కావడం లేదు. ఒకవైపు కొరత లేదంటూ చెపుతూనే మరోవైపు ఆంక్షలు కొనసాగిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక కమర్షియల్ సిలిండర్ విషయంలో మాత్రం వ్యాపార వర్గాలకు కేంద్రం షాక్‌ల మీద షాక్‌లు ఇస్తోంది. రెస్టారెంట్లు, హోటళ్లలో రేట్లు పెంచితే తద్వారా విక్రయాలు తగ్గుతాయని, వచ్చే వినియోగదారుల సంఖ్య తగ్గుతుందని పేర్కొంటున్నారు. పోనీ పెరిగిన ధరలను చూస్తే పెంచక తప్పే పరిస్థితి లేదన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. నిజానికి గ్యాస్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెపుతున్న మోదీ సర్కారు.. ధరలు పెంచుతూ పోవడం వల్ల ఈ భారం తిరిగి ప్రజలపైనే పడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆకాశంలో కారు మబ్బులు.. వణుకుతున్న అన్నదాత

**జూలూరుపాడు :** నింగి నిండా కారుమబ్బులు.. వీస్తున్న ఉగ్రరూప వడగాల్పులు.. రోడ్డు మీద మట్టిని రజనులా ఎగరేస్తున్న గాలి దుమారం.. ఇదీ శనివారం మధ్యాహ్నం జూలూరుపాడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద కనిపించిన భీతావహ దృశ్యం. వర్షం ఇంకా పడలేదు, కానీ పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తుండటంతో, చేతికొచ్చిన పంట ఏమైపోతుందోనన్న భయం రైతును ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సాధారణంగా ఎండకు ఆరబోయాల్సిన మొక్కజొన్నలు ఇప్పుడు దుమ్ము ధూళికి బలవుతున్నాయి. ఒక్కసారిగా వీచిన గాలులకు రోడ్డుపై ఉన్న మట్టి, చెత్తాచెదారం కొనుగోలు కేంద్రంలోని పంటపైకి చేరుతుండటంతో రైతులు హుటాహుటిన పట్టాలు కప్పాల్సి వచ్చింది. గింజ నాణ్యత దెబ్బతింటే కొనుగోలు అధికారులు అభ్యంతరాలు చెబుతారన్న ఆందోళనతో వాన రాకముందే రైతులు నానా యాతన పడుతున్నారు. ఆకాశం వైపు చూస్తూ, "వద్దు నాయనా.. ఇప్పుడే కురవద్దు" అని వేడుకుంటున్న దృశ్యాలు అక్కడి వారిని కలచివేస్తున్నాయి. మండలంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే జల్లులు పడడంతో, ఇక్కడ కూడా ఏ క్షణమైనా వాన ముంచెత్తుతుందన్న భయంతో రైతులు పట్టాలను కప్పి పంటను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే సహకార సంఘం ఆవరణ 5 అడుగుల లోతులో ఉండడం ఇప్పుడు శాపంగా మారింది. వాన పడితే నీరంతా ఇక్కడికే వచ్చి చేరుతుంది. పంట తడవక ముందే తడిసిపోతుందన్న భయం రైతును మానసికంగా కుంగదీస్తోంది. 15 రోజులుగా ధాన్యం ఆరబోసి ఉన్నా లారీలు రాకపోవడంతో ఆ పట్టాల కిందే పడిగాపులు కాస్తూ అన్నదాతలు తమ ప్రాణప్రదమైన పంటను కాపాడుకుంటున్నారు. కేంద్రం ప్రారంభించి 20 రోజులు కావస్తున్నా కేవలం ఒక్క లోడు మాత్రమే వెళ్లడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. తాము ఇక్కడ వానకు, ఎండకు, దుమ్ముకు పడి ఉంటుంటే అధికారులు మాత్రం కదలడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆకాశం మేఘావృతమై గాలి దుమారం రేగుతున్నా యంత్రాంగంలో చలనం లేకపోవడం గమనార్హం. ?పంట పండించడం ఒక ఎత్తయితే, దానిని విక్రయించడం మరో యుద్ధంలా మారింది. ప్రకృతి ప్రకోపించక ముందే అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోతే, ఈ లోతట్టు ప్రాంతంలోని మొక్కజొన్న రాశులు నీటి పాలు కాక తప్పదు. అన్నదాత కళ్లల్లో కనిపిస్తున్న ఈ ఆందోళన తీరాలంటే, తక్షణమే లారీలను పంపి ధాన్యాన్ని తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు వేడుకుంటున్నారు.



# కాంగ్రెస్ మోసాన్ని బయటపెట్టడానికే బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు

**వరంగల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నందుకు నిరసనగా ఈనెల 6న రైతు సంగ్రామ సదస్సు ను నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ వెల్లడించారు. హనుమకొండలోని హంటర్ రోడ్‌లో నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. 2022 మే 6న వరంగల్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు హామీలు ఇచ్చారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా, కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ మోసాన్ని బయటపెట్టడానికే నిర్వహిస్తున్న వరంగల్ రైతు సంగ్రామ సదస్సును విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వెల్లడించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్3(ప్రజాజ్యోతి):**



నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూర్ గేటు సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి ఆదివారం నిజామాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఎర్రకుంట గ్రామానికి చెందిన మాలావత్ పత్యా(48) ఏప్రిల్ 23వ తేదీన ఆత్మకూర్ గేటు సమీపంలో తన ద్విచక్ర వాహనంపై ఎల్లారెడ్డి నుంచి ఇంటికి వస్తుండగా,కారు బైక్ ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదానికి గురయ్యాడు. దింతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.పరిస్థితి విషమించడంతో అక్కడే చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు భార్య చమ్కి ఫిర్యాదులో పేర్కొన్నారు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఇస్రోజీవాడి రైతు వేదికలో రైతు వారోత్సవం

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతులకు శాస్త్రీయ వ్యవసాయ అవగాహన

**కామారెడ్డి రూరల్ మే 3 ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రైతుల అభివృద్ధి మరియు వ్యవసాయ రంగ పురోగతిని లక్ష్యంగా పెట్టుకుని "రైతు వారోత్సవం" కార్యక్రమాన్ని ఈ నెల 04-05-2026 తేదీన ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఇస్రోజీవాడి రైతు వేదిక కార్యాలయంలో ఉదయం 10:00 గంటలకు ప్రారంభం కానుంది. వ్యవసాయ రంగంలో రైతులకు ఆధునిక సాంకేతికతలు, శాస్త్రీయ పద్ధతులు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే రైతులకు వ్యవసాయ శాఖ నిపుణులు పలు కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నారు. ప్రధానంగా రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ ద్వారా భూమి సారాన్ని ఎలా కాపాడుకోవాలి, సమతుల ఎరువుల వినియోగం ద్వారా ఖర్చులను తగ్గించి దిగుబడులు ఎలా పెంచుకోవాలి, సహజ వ్యవసాయం పద్ధతులతో ఆరోగ్యకరమైన పంటల సాగు ఎలా చేయాలి, నాణ్యమైన విత్తనాల వినియోగం వల్ల లభించే ప్రయోజనాలు, పంట రుణాల సద్వినియోగం, వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా ఆధునిక పరికరాల వినియోగం వంటి అంశాలపై విపులంగా వివరించనున్నారు. అదేవిధంగా పంటల దిగుబడులు పెంపు, పెట్టుబడుల తగ్గింపు, వాతావరణ మార్పులకు అనుగుణమైన సాగు విధానాలు, ప్రభుత్వ పథకాల వినియోగం వంటి అంశాలపై కూడా రైతులకు మార్గనిర్దేశనం చేయనున్నారు. వ్యవసాయ నిపుణులతో ప్రత్యక్షంగా మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కూడా రైతులకు కల్పించబడనుంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవగాహన చేసుకుని, శాస్త్రీయ విధానాలను అనుసరించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. కావున ఇస్రోజీవాడి మరియు పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వ్యవసాయ శాఖ అందించే సూచనలు, సలహాలు తెలుసుకొని తమ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమం -- రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ప్రభుత్వం భావిస్తూ రైతుల కోసం ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు.

## నిందితులను పట్టుకుంటాం.. కరీంనగర్ సీపీ వెల్లడి

కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షాపులో దోపిడీ కేసు వివరాలను కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మీడియాకు వెల్లడించారు. ఐదుగురు తుపాకులతో ప్రవేశించారని తెలిపారు. బంగారం కొనుగోలు చేస్తున్నట్లు ప్రవర్తించి తుపాకులతో బెదిరించారని పేర్కొన్నారు. వారిలో నలుగురు నాలుగు రౌండ్లు ఫైరింగ్ చేశారని చెప్పారు. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది గాయపడ్డారని అన్నారు. దోపిడీ తర్వాత వెపన్స్‌ను వారి వెంటనే తీసుకెళ్లారని వివరించారు. ఈ దోపిడీకి సంబంధించి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నామని సీపీ తెలిపారు. నిందితులను కచ్చితంగా పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నామని చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్రంగా మండిపడ్డారు. 24 గంటల్లోగా నిందితులను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కాల్పుల ఘటన ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని అన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 10.45 గంటల ప్రాంతంలో జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలరీ సిబ్బంది షాపు తెరిచి లాకర్ల నుంచి డిస్‌ప్లేలో నగలు పెడుతున్నారు. ఆ సమయంలో రెండు బైక్‌లపై ఐదుగురు దుండగులు షాపులోకి ప్రవేశించారు. తుపాకులు చూపించి నగలు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. వారిపై 7-8 రౌండల్ కాల్పులు జరిపారు. అనంతరం పెద్ద బ్యాగ్‌లో బంగారు నగలను తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. జ్యువెలరీ షాపులో దోపిడీ గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. ఘటనాస్థలిలో కొన్ని బుల్లెట్ షెల్స్, తుపాకీ మ్యాగజైన్ స్వాధీనం చేసుకున్నారు.

## మరణంలోనూ వీడని ప్రేమ బంధం..!

మల్లాపూర్ మే 3: వయసు నిండిన ఓ యువతి, యువకుడి ప్రేమ బంధం చివరికి మరణంలో సైతం వీడలేదు. గత కొంతకాలంగా ఒకరినొకరు ప్రేమించుకుని చివరికి పెద్దలను సైతం ఒప్పించి కొద్ది రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన కాబోయే దంపతుల జంట ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం పాతదామరాజపల్లి గ్రామానికి చెందిన మక్కల సాయికుమార్ (21) అనే యువకుడు సిరిపూర్ గ్రామానికి చెందిన ఓల్లెపు శృతి (19) ఇద్దరు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. పెండ్లి విషయంలో కుటుంబ సభ్యులను ఒప్పించినప్పటికీ ఏమాత్రం ఫలితం లేక పోయింది. ఇక్కడి పరిస్థితులు అనుకూలించగా జీవనోపాధి నిమిత్తం సాయికుమార్ గత 8 నెలల క్రితం గల్ఫ్ దేశమైన బెహరాన్ కి వెళ్లి కార్మికుడిగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తాను అక్కడే ఉండగా ఇక్కడున్న పెద్దలతో మాట్లాడి అందరిని ఒప్పించి రెండు నెలల క్రితం ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. గల్ఫ్ దేశంలో అక్కడి కంపెనీ యాజమాన్యం ఒత్తిడి భరింపలేక మే 1న గదిలోని ఉరేసుకొని ఆత్మ చేసుకుని మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న శృతి ఒకసారిగా కలత చెంది ఎన్నో అష్ట కష్టాలు పడి పెండ్లి చేసుకుందామన్న నేపథ్యంలో మరణ వార్త విని శోకసముద్రంలోకి మునిగిపోయింది. చేసేదేమీ లేక తీవ్ర మనస్థాపం గురై సిర్పూర్ గ్రామంలోని తన ఇంటి వద్దనే ఉరేసుకొని మరణించింది. ఈ ఆత్మహత్యల సంఘటనలపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పెళ్లి పీటలు ఎక్కాల్సిన కాబోయే నవ దంపతులు ఇద్దరు మృతి చెందడం పట్ల బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి. ఈ సంఘటన మల్లాపూర్ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## ఇందుర్తి ఎల్లమ్మ ఆలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పూజలు

**చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో కరీంనగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శివకుమార్-ప్రణీత దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని గౌడ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపూల నరేందర్, ఉప సర్పంచ్ అనిల్ కుమార్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, జర్నలిస్ట్ గుడికందుల దాసు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘ నాయకులు

## రెండు వారాల పాటు మైదాను తినడం మానేస్తే

# శరీరంలో జరిగే మార్పులు ఇవే



మైదా (=వటఱఅవం ఖీశ్రీశీబతీ) మనకు తెలియకుండానే రోజువారీ ఆహారంలో భాగమైపోయిన పదార్థం. బ్రెడ్, బిస్కెట్లు, నూడుల్స్, కేకులు, పేస్ట్రీలు వంటి అనేక వంటకాలలో దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. రుచిగా ఉన్నప్పటికీ, ఇందులో పోషకాలు తక్కువగా ఉండటం, జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండడంతో, ఆరోగ్య నిపుణులు దీనిని పరిమితం చేయాలని సూచిస్తున్నారు. అందుకే కొందరు కొంతకాలం మైదాను పూర్తిగా మానేసి శరీరంలో వచ్చే మార్పులను గమనిస్తున్నారు. కేవలం రెండు వారాల పాటు మైదా తీసుకోకుండా ఉంటే కొన్ని స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

జీర్ణ వ్యవస్థకు..

మైదాను ఆహారం నుంచి తొలగించడంతో జీర్ణక్రియలో మెరుగుదల కనిపిస్తుంది. ఫైబర్ లేని మైదా జీర్ణక్రియను మందగింపజేస్తుంది. దానికి బదులుగా సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు తీసుకుంటే ఉబ్బరం తగ్గి, పొట్ట తేలికగా అనిపిస్తుంది. అలాగే శక్తి స్థాయిలు స్థిరంగా మారుతాయి. మైదాతో తయారైన పదార్థాలు రక్తంలో చక్కెరను వేగంగా పెంచి, వెంటనే తగ్గిస్తాయి. దీంతో అలసట, నీరసం వస్తాయి. మైదా మానేయడం వల్ల ఈ మార్పులు తగ్గి, శక్తి స్థాయి సంతులితంగా ఉంటుంది. ఆకలి కూడా నియంత్రణలోకి వస్తుంది. మైదా ఎక్కువసేపు తృప్తిని ఇవ్వదు కాబట్టి తరచూ తినాలనిపిస్తుంది. కానీ ఫైబర్, ప్రోటీన్ ఉన్న ఆహారం తీసుకుంటే ఎక్కువసేపు నిండుగా అనిపించి అనవసరంగా తినడం తగ్గుతుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది.

**చర్మ సంరక్షణకు..**

మైదా పదార్థాల్లో ఎక్కువగా ఖాళీ క్యాలరీలు, చక్కెరలు, కొవ్వు ఉంటాయి. వీటిని తగ్గించడం వల్ల అదనపు క్యాలరీలు తగ్గి, కొంతవరకు బరువు నియంత్రణలోకి వస్తుంది. ఉబ్బరం కూడా తగ్గినట్లు అనిపిస్తుంది. చర్మంపై కూడా స్వల్ప మార్పులు కనిపిస్తాయి. ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడంతో శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గి, మొటిమలు లేదా చర్మ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. మైదా మానేసిన మొదటి రోజుల్లో తినాలనే కోరికలు పెరగవచ్చు. ముఖ్యంగా బ్రెడ్, బేకరీ పదార్థాలు ఎక్కువగా తీసుకునే వారికి ఇది సహజమే. అయితే కొద్ది రోజుల్లోనే శరీరం అలవాటు పడడంతో ఈ కోరికలు తగ్గిపోతాయి. మైదా పిండిని మానేయడం వల్ల ఈ విధంగా మన శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**వీటిని తీసుకోవాలి..**

మైదాను మానేటప్పుడు దానికి బదులుగా సంపూర్ణ గోధుమలు, జొన్నలు, రాగులు, ఓట్స్, పప్పులు వంటి పోషకాహారం తీసుకోవడం అవసరం. కేవలం మైదాను మానేయడం సరిపోదు, మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. రెండు వారాల పాటు మైదాను దూరం పెట్టడం ద్వారా శరీరంలో వచ్చే చిన్న మార్పులను గమనించవచ్చు. ఇది కఠిన నియమం కాదు, కానీ మన ఆహారం శరీరంపై ఎలా ప్రభావం చూపుతుందో అర్థం చేసుకునేందుకు మంచి అవకాశమని నిపుణులు సూచిస్తున్నారు.

# స్ట్రెస్ తగ్గించడానికి తక్షణం చేయగల సులభమైన పద్ధతులు ఏమిటి..?



నిద్రలేమి ఉన్నప్పుడు వెంటనే నిద్ర పట్టడానికి ఏమి చేయాలి? ఆందోళన వచ్చినప్పుడు వెంటనే ఎలా తగ్గించుకోవాలి? ఐదు నిమిషాల్లో మనసును ప్రశాంతంగా చేసుకోవడం ఎలా? శ్వాస వ్యాయామాలు స్ట్రెస్ తగ్గించడంలో ఎలా సహాయపడతాయి? రాత్రి నిద్రకు ముందు చేయాల్సిన అలవాట్లు ఏమిటి? ఎక్కువగా ఆలోచించడం ఎలా తగ్గించాలి?ఫోన్, స్క్రీన్ వాడకం నిద్రపై ఎలా ప్రభావం చూపుతుంది? ధ్యానం వెంటనే రిలాక్స్ కావడానికి సహాయ పడుతుందా? ఆందోళన సమయంలో మనసును మళ్లించడం ఎలా? స్ట్రెస్ ఉన్నప్పుడు ఏ ఆహారం తీసుకోవాలి? నిద్రలేమి సమస్యకు సహజ పరిష్కారాలు ఏమిటి? శరీరం, మనసు రిలాక్స్ కావడానికి బెస్ట్ టెక్నిక్స్ ఏవి? మ్యూజిక్ లేదా సౌండ్స్ స్ట్రెస్ తగ్గించడంలో ఉపయోగ పడతాయా? రోజువారీ జీవితంలో స్ట్రెస్‌ని ఎలా కంట్రోల్ చేయాలి? ఒక్కసారిగా ఆందోళన వచ్చినప్పుడు వెంటనే ఏమి చేయాలి?

రాత్రి పడుకున్న తర్వాత కూడా ఆలోచనలు ఆగకపోతే ఎలా నియంత్రించాలి? స్ట్రెస్ వల్ల శరీరంపై వచ్చే లక్షణాలు ఏమిటి? నిద్రపోవడానికి ముందు ఏవి చేయకూడదు?కాఫీ లేదా టీ ఎక్కువగా తాగితే నిద్రపై ప్రభావం ఉంటుందా? యోగా ద్వారా స్ట్రెస్ తగ్గించుకోవచ్చా? ఏ ఆసనాలు మంచివి? రోజు ఎంతసేపు ధ్యానం చేస్తే మంచి ఫలితం వస్తుంది? పనిలో ఒత్తిడిను ఎలా మేనేజ్ చేయాలి? ఎక్కువగా ఆలోచించడం ఆపడానికి ఏ టెక్నిక్స్ ఉపయోగపడతాయి? ఆందోళన వల్ల గుండె వేగంగా కొట్టుకోవడం సాధారణమేనా?రాత్రి నిద్ర మధ్యలో మేల్కొన్నప్పుడు మళ్లీ నిద్రపోవడానికి ఏమి చేయాలి? మొబైల్ ఫోన్ వాడకం నిద్రలేమికి ఎలా కారణమవుతుంది? స్ట్రెస్ తగ్గించడానికి ఏ పండ్లు, ఆహారం మంచివి? ప్రకృతి దగ్గర గడపడం మానసిక ప్రశాంతతకు ఎలా సహాయపడుతుంది? రోజువారీ వ్యాయామం నిద్రను ఎలా మెరుగుపరుస్తుంది? ఆందోళన ఎక్కువైతే డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలి? మ్యూజిక్ థెరపీ నిజంగా స్ట్రెస్ తగ్గిస్తుందా? డీప్ బ్రీదింగ్ ఎలా చేయాలి? రోజుకు ఎంతసేపు స్క్రీన్ టైమ్ ఉండాలి? నిద్రలేమి వల్ల దీర్ఘకాలంలో వచ్చే సమస్యలు ఏమిటి? స్ట్రెస్ తగ్గించడానికి హాబీలు ఎంతవరకు సహాయపడతాయి? ఉదయం అలవాట్లు మానసిక ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతాయి? ఆందోళన సమయంలో శరీరాన్ని రిలాక్స్ చేయడానికి ఏమి చేయాలి? నిద్రకు సరైన టైమ్ ఏమిటి?మైండ్ ఫుల్‌నెస్ (ఎఱఅఎటబశ్రీఅవంం) అంటే ఏమిటి? అది ఎలా ఉపయోగపడుతుంది? అనే అంశాలను గురించి ప్రముఖ వైద్యనిపుణులు డా.విక్రాంత్ సింగ్ ఠాకూర్ సాక్షి లైఫ్ కు వివరించారు. ఆ విశేషాలు ఈ కింది వీడియో చూసి తెలుసుకోండి..

# ఆరోగ్యానికి మేలే అయినా..



వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో కొబ్బరి నీళ్లు చాలా మందికి సహజ శీతల పానీయంగా మారుతుంది. అయితే ఇటీవలి కాలంలో ఇది నిజంగా అంత ఉపయోగకరమా? లేక సోషల్ మీడియా ప్రభావంతో అతిగా ప్రాచుర్యం పొందిందా? అనే చర్చ కూడా ఎక్కువగా జరుగుతోంది. దేశంలో చాలా ప్రాంతాల్లో కొబ్బరి నీటిని కేవలం వేసవిలోనే కాకుండా సంవత్సరమంతా తాగుతారు. వీటిలో ఉండే ఎలక్ట్రోలైట్స్ శరీరానికి అవసరమైన ద్రవ సమతౌల్యాన్ని అందించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఇవి కండరాల నొప్పులను తగ్గించడంలో, డీహైడ్రేషన్‌ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒక గ్లాస్ కొబ్బరి నీటిలో ఒక మీడియం సైజు అరటిపండుతో సమానమైన లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో పొటాషియం ఉంటుంది. అదేవిధంగా కొబ్బరి నీటిలో మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు కూడా కొంతమేర లభిస్తాయి. ఇవి చెమట ద్వారా కోల్పోయే ఖనిజాలను భర్తీ చేయడంలో సహాయపడతాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇది తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం. సోడాలు, ప్రాసెస్ చేసిన జ్యూస్‌లతో పోలిస్తే ఇందులో చక్కెర శాతం తక్కువగా ఉంటుంది (సుమారు 4-6 శాతం). అందువల్ల ఇది ఆరోగ్యకరమైన పానీయంగా పరిగణించబడుతుంది. అయితే తాజా కొబ్బరి నీరే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్యాకేజ్డ్ రూపంలో వచ్చే కొబ్బరి నీటిలో మైక్రోప్లాస్టిక్స్, ప్రిజర్వేటివ్స్, కృత్రిమ రుచులు కలిసే అవకాశం ఉండటం వల్ల దాని పోషక విలువలు తగ్గిపోతాయి. అంతేకాకుండా పరిశోధనలు చెబుతున్నట్లు, సాధారణంగా కూర్చునే జీవనశైలి ఉన్నవారికి ఇది సాధారణ నీటితో పోలిస్తే ప్రత్యేక ప్రయోజనం ఇవ్వదు.

సంప్రదాయ పానీయాలను మరువద్దు..

ఇక సంప్రదాయ పానీయాలు కూడా కొబ్బరి నీటికి సమానంగా లేదా మరింత ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. చాస్ (మజ్జిగ) ప్రోబయోటిక్ గుణాలు కలిగి ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సత్తు పానీయం శక్తిని నిలకడగా అందిస్తుంది. బేల్ శర్బత్ వంటి పానీయాలు వేడి వల్ల కలిగే జీర్ణ సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడతాయి. ఇవి తక్కువ ఖర్చుతో లభించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. అయితే కొబ్బరి నీటిని అధికంగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుంది.

ముఖ్యంగా

ఇందులో పొటాషియం అధికంగా ఉండటం వల్ల హైపర్‌కలీమియా అనే పరిస్థితి ఏర్పడి ప్రాణాపాయం కలిగిస్తుంది. అలాగే ఎక్కువగా తాగితే విరేచనాలు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి.

ఎంత పరిమాణంలో తాగాలి..

ప్రీ-డయాబెటిస్ ఉన్నవారిలో కొబ్బరినీళ్లు షుగర్ స్థాయిలను పెంచే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. సోడియం తక్కువగా ఉండటం వల్ల కొన్ని ప్రత్యేక ఆరోగ్య సమస్యలున్నవారికి ఇది సరిపోదు. కాబట్టి కొబ్బరి నీటిని సరైన పరిమాణంలో మాత్రమే తీసుకోవడం మంచిది. సాధారణంగా ఆరోగ్యవంతులైన వ్యక్తులు రోజుకు సుమారు 100-150 మిల్లీలీటర్ల వరకు తీసుకోవచ్చు. ఖాళీ కడుపుతో తీసుకుంటే శరీరం దాని పోషకాలను మెరుగ్గా గ్రహిస్తుంది. కొబ్బరి నీరు ఒక సహజమైన, ఆరోగ్యకరమైన పానీయం అయినప్పటికీ ఇది ఏదైనా అద్భుత ఔషధం కాదు. ప్రాసెస్ చేసిన పానీయాలకంటే ఇది మెరుగైనదే కానీ, సాధారణ నీటిని పూర్తిగా భర్తీ చేయదు. ఆర్థికంగా చూస్తే కొంతమందికి ఇది ఖరీదైన ఎంపిక అవుతుంది. అందువల్ల శరీర అవసరాలు, అందుబాటు ఆధారంగా పానీయాలను ఎంచుకోవడం ఉత్తమం. వేసవిలో హైడ్రేషన్ ముఖ్యమని, పానీయం ఏదైనా కావచ్చు, కానీ మితిమీరకుండా తీసుకోవడం మరింత ముఖ్యమైందని నిపుణులు సూచిస్తున్నారు.



## బిజినెస్

### అమ్మకాల్లో హవా.. టీవీఎస్ రికార్డ్!



టీవీఎస్ మోటార్ ఏప్రిల్‌లో 4,73,970 వాహనాలు విక్రయించింది. గతేడాది ఇదే నెలలో అమ్మిన 4,43,716 యూనిట్లతో పోలిస్తే ఇవి 7% అధికంగా ఉన్నాయి. టూ వీలర్స్ మొత్తం విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 6% పెరిగి 4,30,150 నుంచి 4,55,333 యూనిట్లకు చేరాయి. దేశీయ ద్విచక్ర వాహన విక్రయాల్లో 8 శాతం వృద్ధి సాధించింది. గతేడాది ఏప్రిల్‌లో 3,23,647 యూనిట్లుగా ఉన్న అమ్మకాలు, ఈ ఏడాది 3,48,545 యూనిట్లకు చేరాయి. గతేడాది 1,69,741 యూనిట్లుగా ఉన్న స్కూటర్ల విక్రయా లు, ఈసారి 24 శాతం వృద్ధితో 2,11,158 యూనిట్లకు పెరిగాయి. అయితే.. మోటార్‌సైకిళ్ల అమ్మకాల్లో వేగం కొంత తగ్గింది. గత ఏడాది ఏప్రిల్‌లో 2,20,347 యూనిట్లు అమ్ముడవగా, గత నెలలో ఆ సంఖ్య 2,00,039 యూనిట్లకు పరిమితమైంది.

### సాఫ్ట్‌వేర్ రంగంలో 18 ఏళ్ల అనుభవం.. ఏఐ దెబ్బకి మెక్‌డొనాల్డ్స్‌లో..



సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ సంచలనాలు సృష్టిస్తోంది. ఈ ఏఐ కారణంగా ఉద్యోగాలు పోతాయనే ఆందోళన రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఈ క్రమంలో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఏళ్ల అనుభవం ఉండి.. ఏఐ కారణంగా ఉద్యోగం కోల్పోయానంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఏఐ కారణంగా ఎనిమిది నెలల క్రితం తాను ఉద్యోగం కోల్పోయానంటూ ఆ వ్యక్తి తన పోస్టులో పేర్కొన్నాడు. తమ బృందంలో 12 మంది ఐటీ ఉద్యోగులం ఉండేవాళ్లమని, కంపెనీ మా అందరినీ తొలగించి కేవలం ఇద్దరు ఏఐ నిపుణులను నియమించుకుందని తెలిపాడు. 100కు పైగా ఉద్యోగాలకు అప్లై చేసినా జాబ్ దొరకలేదని వెల్లడించాడు. చివరకి కుటుంబ పోషణ కోసం ప్రస్తుతం మెక్‌డొనాల్డ్స్‌లో చేరినట్లు తెలిపాడు. తనకు తెలిసిన అనేక మంది అనుభవజ్ఞులైన ఇంజినీర్లు కూడా ప్రస్తుతం ఇదే సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపాడు. వారిలో కొందరు సంబంధంలేని ఉద్యోగాల్లో చేరినట్లు వెల్లడించాడు. ఈ పోస్టు తాజాగా నెట్టింట తీవ్ర చర్చకు దారి తీయగా.. నెటిజన్లు దీనిపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆ ఇంజినీర్ ఆవేదనను సమర్థిస్తూ కామెంట్లు పెడుతుండగా. మరికొందరు అనుభవం ఉన్నవారు ఏఐ సాధనాలు నేర్చుకుంటే.. వారికి డిమాండ్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

# చమురు ఉత్పత్తి పెంపునకు ఒపెక్ ఓకే.. కానీ, కాగితాల మీదే!

ఇంటర్నెట్ డెస్క్: జూన్ నెలలో చమురు ఉత్పత్తి కోటాను పెంచేందుకు చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్‌ం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, ఇరాన్- అమెరికా వ్యవహారం కొలిక్కి రాకపోవడం, హర్మూజ్ జలసంధి ఇంకా తెరుచుకోకపోవడంతో వాస్తవంలో ఒపెక్‌ం దేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితిలో లేవు. దీంతో ఈ అంగీకారం కేవలం కాగితాలకే పరిమితం కానుంది. ఫిబ్రవరి చివర్లో ప్రారంభమైన యుద్ధం కారణంగా ప్రపంచంలోనే చమురు రవాణాకు అత్యంత కీలక మార్గం 'హర్మూజ్ జలసంధి' మూతపడింది. దీనివల్ల చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా, కువైట్, అల్జీరియా, కజకిస్థాన్, రష్యా, ఒమన్ దేశాలు ఆదివారం సమావేశమై చమురు ఉత్పత్తి పెంపునకు పచ్చజెండా ఊపాయి. రోజుకు 1,88,000 బ్యారెళ్ల మేర చమురు ఉత్పత్తిని పెంచాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. ఇటీవల ఈ సమాఖ్య నుంచి యూఏఈ వైదొలిగిన సంగతి తెలిసిందే. అంతకుముందు జరిగిన సమావేశంలోనూ చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి ఒపెక్‌ం అంగీకరించింది. ఇలా ఉత్పత్తి పెంచేందుకు నిర్ణయించడం వరుసగా ఇది మూడోసారి. కాల్పుల విరమణ కొనసాగుతున్నా ఉద్రిక్తతలు సద్దుమణిగితే ఆ మేర ఉత్పత్తి పెంచడం సాధ్యమవుతుంది.



#### ఒక్క బ్యారెలూ ఎగుమతి చేయలేదు

గల్ఫ్ దేశాల్లో ఒకటైన కువైట్ ఏప్రిల్ నెలలో ఒక్క బ్యారెల్ చమురు కూడా ఇతర దేశాలకు ఎగుమతి చేయలేదని ట్యాంకర్‌ట్రాకర్ వెబ్‌సైట్ పేర్కొంది. 1991 గల్ఫ్ వార్ తర్వాత నెల రోజుల్లో ఒక్క బ్యారెల్ చమురు కూడా ఎగుమతి చేయకపోవడం ఇదే తొలిసారి అని పేర్కొంది. ఎగుమతిని చేయనప్పటికీ.. ఉత్పత్తి చేసిన క్రూడాయిల్‌ను ఆ దేశం కొంతమేర స్టోరేజీ చేస్తోందని, మరికొంత క్రూడాయిల్‌ను రిఫైన్ ఉత్పత్తులుగా మారుస్తోందని ట్యాంకర్ ట్రాకర్ తెలిపింది.

# డీలాపడ్డ టెక్స్‌టైల్స్ ఎగుమతులు: కారణం ఇదే!

పత్తి వంటి కీలక ఉత్పత్తుల రవాణా (షిప్‌మెంట్‌లు)లో తగ్గుదల కారణంగా టెక్స్‌టైల్స్, గార్మెంట్ ఎగుమతులు 2025--26లో 2.2% తగ్గి 35.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్‌ఐ) ఈ విషయాలు వెల్లడించింది. రూపాయిపరంగా కూడా గత ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 2.1% తగ్గాయి. ఆర్థిక సంవత్సరంలో పత్తి టెక్స్‌టైల్స్ (--3.9%), రెడీమేడ్ దుస్తులు (--1.4%), కార్పెట్లు (--5.3%) వంటి ప్రధాన విభాగాల్లో తగ్గుదల ధోరణి కనిపించింది. అయితే హస్తకళల ఎగుమతులు మాత్రం స్వల్పంగా 1.5% పెరిగాయి. "రూపాయి, డాలర్ మారకం వృద్ధిలో వ్యత్యాసం ఒక వ్యవస్థాత్మక సమస్యకు సంకేతం. భారత్ విలువపరంగా ఎక్కువగా ఎగుమతులు చేస్తున్నప్పటికీ, అంతర్జాతీయంగా డాలర్ల రూపంలో తక్కువ ఆదాయం ఆర్జిస్తోంది. ఉదాహరణకు, మ్యాన్--మేడ్ టెక్స్‌టైల్స్ రూపాయి పరంగా 3.6% పెరిగినా, డాలర్ పరంగా 0.8% తగ్గాయి. అలాగే, గార్మెంట్స్ ఎగుమతులు రూపాయి పరంగా 2.9% పెరిగినా, డాలర్ పరంగా 1.4% క్షీణించాయి" అని జీటీఆర్‌ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ తెలిపారు. కరెన్సీ క్షీణత వల్లే




వృద్ధి కనిపిస్తోందే తప్ప పోటీ సామర్థ్యాల వల్ల కాదని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి కీలకమైన గ్లోబల్ మార్కెట్లలో భారత్ విస్తరించలేకపోవడమో, లేదా మార్కెట్ వాటాను కోల్పోవడమో జరుగుతోందని, ముఖ్యంగా కారి?మక శక్తి ఎక్కువగా ఉండే రంగాల్లో ఇది ప్రస్ఫుటంగా ఉంటోందని వివరించారు.

# అపర కుబేరుడి చేతికి రాజస్థాన్ రాయల్స్.. రూ.15 వేల కోట్లకు కొనేశాడు..!

## స్పోర్ట్స్

ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ మరోసారి చేతులు మారింది. పంతొమ్మిదో సీజన్ ఆరంభానికి ముందు జైపూర్‌కు చెందిన ఈ ఫ్రాంచైజీని కల్ సొమాని గ్రూప్ కొనుగోలు చేయగా.. ఇప్పుడు బ్రిటన్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయుడు లక్ష్మి మిట్టల్ భారీ ధరకు దక్కించుకున్నాడు. 1.65 బిలియన్ డాలర్లకు (భారతీయ కరెన్సీలో రూ.15,660 కోట్లు) రాజస్థాన్ జట్టును ఈ వ్యాపార దిగ్గజం సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ మధ్యలోనే రాజస్థాన్ రాయల్స్‌కు కొత్త బాస్ చేతుల్లోకి వెళ్లింది. స్టీల్ వ్యాపారంలో దిగ్గజం లక్ష్మి మిట్టల్ కుటుంబం భారీ ధరకు రాజస్థాన్ యాజమాన్యం హక్కులు సాధించింది. ఫ్రాంచైజీలో 75 శాతం వాటా మిట్టల్ కుటుంబానిది కాగా.. సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అదార్ పూనావాలా, మనోజ్ బడాలేలు సహ యజమానులుగా కొనసాగనున్నారు. ఐపీఎల్ ఆరంభ సీజన్ జట్లలో ఒకటైన రాజస్థాన్ రాయల్స్‌ను కొనుగోలు చేయడానికి కుటుంబ నేపథ్యమూ ఓ కారణమని లక్ష్మి మిట్టల్ తెలిపాడు. మాది రాజస్థాన్ కుటుంబం. అందుకే రాజస్థాన్ రాయల్స్‌ను కొనుగోలు చేశా. స్కూల్లో నేను క్రికెట్ ఆడాను. అప్పటి నుంచి నాకు క్రీడలంటే చాలా ఇష్టం. ఎందరో గొప్ప ఆటగాళ్లు రాజస్థాన్ జెర్సీని ధరించారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన భారత దిగ్గజాలూ రాజస్థాన్‌కు ఆడారు. సో.. నేను ఈ గొప్ప జట్టులో భాగం కావాలనుకున్నా. స్టేడియంలో మ్యాచ్ చూస్తూ అభిమానులతో కలిసి రాజస్థాన్ విజయాన్ని కాంక్షించేందుకు ఆతృతగా ఎదురు చూస్తున్నా అని లక్ష్మి మిట్టల్ ఒక



ప్రకటనలో వెల్లడించారు. పంతొమ్మిదో సీజన్‌కు ముందే రాజస్థాన్ ఫ్రాంచైజీ వేలంలో భారీ ధర పలికింది. బ్రిటన్‌కు చెందిన కల్ సొమనీ నాయకత్వంలోని సంఘం.. రాబ్ వాల్టన్(వాల్‌మార్ట్), ది హంప్ (ఫోర్డ్) కుటుంబాలు రాజస్థాన్ జట్టును హస్తగతం చేసుకున్నాయి. అయితే.. సీజన్ మధ్యలోనే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ లక్ష్మి మిట్టల్ కుటుంబం అత్యధిక వాటాను కొనుగోలు చేసింది. 75 శాతం వాటాలో మిట్టల్ ఫ్యామిలీ ఫ్రాంచైజీలో పెద్దన్నలా వ్యవహరించనుంది. అడార్ పునావాలా 18 శాతం, మిగిలిన ఏడు శాతం వాటా మనోజ్ బడలే పేరున ఉంది.

### చరిత్ర సృష్టించిన సీఎస్‌కే చిచ్చర పిడుగు




ఐపీఎల్-2026లో చెన్నై సూపర్ కింగ్స్ యువ ఆటగాడు కార్తీక్ శర్మ ఎట్టకేలకు తన బ్యాట్ ఝుళిపించాడు. ఈ ధనాధన్ లీగ్‌లో భాగంగా శనివారం చెపాక్ వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కార్తీక్ అద్భుతమైన హాఫ్ సెంచరీతో మెరిశాడు. 160 పరుగుల లక్ష్య చేధనలో అతడు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. మొత్తంగా 40 బంతులు ఎదుర్కొన్న కార్తీక్.. 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 54 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో కార్తీక్ శర్మ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్‌పై సీఎస్‌కే తరపున హాఫ్ సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా కార్తీక్ నిలిచాడు. కార్తీక్ కేవలం 20 ఏళ్ల 6 రోజుల్లో ఈ ఫీట్‌ను సాధించాడు. ఓవరాల్‌గా ముంబైపై తక్కువ వయసులో 50కు పైగా పరుగులు చేసిన జాబితాలో కార్తీక్ మూడో స్థానంలో నిలిచాడు. తొలి రెండు స్థానాల్లో సంజూ శాంసన్, శుభ్‌మన్ గిల్ ఉన్నారు. కాగా గతేడాది జరిగిన మినీ వేలంలో కార్తీక్ శర్మను రూ.14 కోట్ల భారీ ధరకు సీఎస్‌కే కొనుగోలు చేసింది. అయితే సీజన్ ఆరంభ మ్యాచ్‌లలో అతడు రాణించకపోవడంతో ఫ్యాన్స్ విమర్శించారు. కానీ ఇప్పుడు తనలోని అసలైన ఆటను కార్తీక్ బయటపెట్టాడు.

### సునీల్ నరైన్ సరికొత్త చరిత్ర



కేకేఆర్ స్టార్ స్పిన్నర్ సునీల్ నరైన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో 200 వికెట్లు తీసిన తొలి విదేశీ బౌలర్‌గా, ఓవరాల్‌గా మూడో బౌలగా రికార్డు నెలకొల్పాడు. ఒకే ఫ్రాంచైజీ తరపున ఈ ఘనత సాధించిన ఏకైక బౌలర్‌గానూ రికార్డుల్లోకెక్కాడు. నరైన్ తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభం నుంచి (2012) కేకేఆర్‌కు మాత్రమే ఆడాడు. ఐపీఎల్‌లో 200 వికెట్లు తీసిన మిగతా ఇ?ద్దరు బౌలర్లు చహల్ (228), భువనేశ్వర్ కుమార్ (215) ఒకటికి మించి ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించారు. నరైన్ తన 197 మ్యాచ్‌ల ఐపీఎల్ కెరీర్‌లో ఓ 5 వికెట్ల ప్రదర్శన, ఏడు 4 వికెట్ల ప్రదర్శనల సాయంతో 201 వికెట్లు తీశాడు. నరైన్ ఎకానమీ (6.79) టాప్-2 బౌలర్లు చహల్ (8.02), భువీ (7.68) కంటే తక్కువ ఉండటం? మరో రికార్డు. ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఇవాల్టి (మే 3) మధ్యాహ్నం మ్యాచ్‌లో నరైన్ ఈ చారిత్రక మైలురాయిని అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో నరైన్ 4 ఓవర్లలో 31 పరుగులకు 2 వికెట్లు తీశాడు. తొలుత తీసిన సలీల్ అరోరా వికెట్ నరైన్‌కు డబుల్ సెంచరీ వికెట్. ఆతర్వాత అతను కీలకమైన ఇషాన్ కిషన్ వికెట్ కూడా తీసి సన్‌రైజర్స్‌ను భారీ దెబ్బ కొట్టాడు. మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తున్న సన్‌రైజర్స్ కేకేఆర్ బౌలర్ల ధాటికి 17.3 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంది. నరైన్‌తో పాటు వరుణ్ చక్రవర్తి (4-0-36-3), వైభవ్ ఆరోరా (2.3-0-23-1) కార్తీక్ త్యాగి (3-0-24-1), గ్రీన్ (3-0-34-1), అనుకూల్ రాయ్ (1-0-8-1) సన్‌రైజర్స్‌ను ఇబ్బంది పెట్టారు. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో ట్రవిస్ హెడ్ (61) అర్ధ సెంచరీతో సత్తా చాటగా.. ఇషాన్ కిషన్ (42) రాణించాడు. మిగతా ఆటగాళ్లలో అభిషేక్ శర్మ 15, క్లాసెన్ 11, స్మరణ్ రవిచంద్రన్ 4, అనికేత్ వర్మ 6, సలీల్ అరోరా 2, కమిన్స్ 10, శివాంగ్ కుమార్ 1 పరుగుకు ఔటయ్యారు. హర్షల్ పటేల్ 1, ఎషాన్ మలింగ 1 పరుగుతో క్రీజ్‌లో ఉన్నారు.



# యశ్‌తో బోల్డ్ సీన్స్.. తొలగించాలంటూ హీరోయిన్ రిక్వెస్ట్!

కేజీయఫ్ 2 లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత కన్నడ స్టార్ యశ్ నటించిన పాన్ వరల్డ్ చిత్రం టాక్సిక్. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మార్చిలోనే విడుదల కావాల్సింది. కానీ చివరి నిమిషంలో జూన్ 4వ తేదికి వాయిదా వేశారు. ఇప్పుడు జూన్‌లో కూడా ఈ చిత్రం విడుదల కావడం లేదు. సినిమా ఔట్‌పుట్ బాగా వచ్చిందని..ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. సినిమా ప్రమోషన్స్ కోసమే వాయిదా వేస్తున్నట్లు యశ్ ప్రకటించారు. కొత్త తేదిని త్వరలో ప్రకటించనున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ గాసిప్ నెట్టింట వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ.. చిత్రబృందానికి వింత విజ్ఞప్తి చేసిందట. షూటింగ్ సమయంలో కథ డిమాండ్ మేరకు యశ్, కియారాల మధ్య కొన్ని బోల్డ్ సీన్లు చిత్రీకరించారట.  ఇలాంటి సన్నివేశాలు ఉంటాయని కియారాకి ముందే చెప్పారట. ఆమె అన్నింటికి ఒప్పుకొనే సినిమాకు సైన్ చేసిందట. ఇష్టంతోనే బోల్డ్ సీన్లు చేసినప్పటికీ.. ఫైనల్ కట్ చూసి ఇప్పుడు ఆమె అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. బోల్డ్ సీన్లు తెరపై మరింత ఘటూగా ఉన్నాయని..వాటిని అలాగే చూపిస్తే తన ఇమేజ్‌పై ప్రభావం పడుతుందని భయపడుతుందట. అందుకే వాటిని తొలగించడా లేదా నిడివి తగ్గించే ప్రయత్నం చేయమని దర్శకురాలికి రిక్వెస్ట్ చేసినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.  అయితే ఆయా సన్నివేశాలు కథకి చాలా కీలకమని..వాటిని తొలగిస్తే సినిమాలోని భావోద్వేగ తీవ్రత తగ్గుతుందని భావిస్తున్నారట. మరి కియారా రిక్వెస్ట్ మేరకు ఆ సీన్లను తొలగిస్తారా లేదా అలానే ఉంచుతారా అనేది తెలియాలంటే రిలీజ్ వరకు ఎదురు చూడాల్సిందే.

# గ్లామర్ పాత్రలకు బ్రేక్ .. శ్రీలీల కెరీర్‌లో కొత్త మలుపు

టాలీవుడ్‌లో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల ఇప్పుడు తన కెరీర్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. 'పెళ్లిసందడి' సినిమాతో అలరించిన ఆమె, అద్భుతమైన డాన్స్, ఆకట్టుకునే నటనతో యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. వరుసగా స్టార్ హీరోల సరసన నటిస్తూ కెరీర్ గ్రాఫ్‌ను వేగంగా పెంచుకున్నప్పటికీ, ఇటీవల ఆమె నటించిన కొన్ని భారీ సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాయి. ఈ నేపథ్యంలో శ్రీలీల తన రూట్‌ను మార్చుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు గ్లామర్, కమర్షియల్ పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన ఆమె, ఇకపై బలమైన కథాంశం ఉన్న సినిమాలపై దృష్టి పెట్టాలని భావిస్తోంది. ముఖ్యంగా కుటుంబ కథా చిత్రాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో నటించాలని తన కోరికను వెల్లడించింది. ఇక ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ కోలీవుడ్‌పైనా ఫోకస్ పెంచింది. ఇప్పటికే 'పరాశక్తి' అనే తమిళ చిత్రంతో అక్కడి ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, ఇప్పుడు ధనుష్ సరసన ఆయన 55వ చిత్రంలో నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే బాలీవుడ్‌లో కూడా ఓ సినిమాతో బిజీగా ఉంది. అయితే తన కెరీర్ ప్రయాణంపై స్పందించిన శ్రీలీల, "వైవిధ్యభరితమైన పాత్రలే నటిగా నాలోని పూర్తి ప్రతిభను బయటకు తీస్తాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కావడం ఇష్టం లేదు. ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రలు చేయాలనుకుంటున్నాను" అని పేర్కొంది. అందుకే ఇకపై కథల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తానని తెలిపింది. శ్రీలీల చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆమె తీసుకున్న ఈ కొత్త దిశలోని నిర్ణయం కెరీర్‌కు ఎంతవరకు సహాయపడుతుందో చూడాలి. అయితే నటిగా మరింత వైవిధ్యం చూపించాలని ఉన్న ఆమె తపనను అభిమానులు స్వాగతిస్తున్నారు.కాగా, శ్రీలీల చివరిగా పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది.



# పూజా కార్యక్రమాలతో మొదలైన గోపీచంద్ కొత్త సినిమా.. వి.వెంకట్ దర్శకత్వంలో భారీ ప్రాజెక్ట్!



యాక్షన్ హీరో గోపీచంద్ తన 34వ చిత్రాన్ని ఆదివారం నాడు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. 'యాత్ర', 'ఆనందో బ్రహ్మ' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన 70ఎంఎ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా. యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వి.వెంకట్, ఒక గ్రిప్పింగ్ మరియు రూటెడ్ కథతో ఈ సినిమాను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. ఇటీవల విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచింది. మండుతున్న ఆకాశం, ఒక కొండపై గంభీరంగా నిలబడిన బ్లాక్ పాంథర్ విజువల్స్ చూస్తుంటే, ఇది ఒక ఇంటెన్స్ మైథికల్ యాక్షన్ డ్రామా అని స్పష్టమవుతోంది. ఈ చిత్రానికి టాలీవుడ్ టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. సామ్ సి.ఎస్ (ఝుఎ జూ) సంగీతాన్ని అందిస్తుండగా, శామ్‌దత్ ఐఎస్‌సి ఛాయాగ్రహణం బాధ్యతలు చేపట్టారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రామకృష్ణ-మౌనిక ప్రొడక్షన్ డిజైనర్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గోపీచంద్ 'భరత వర్ష' అనే పీరియడ్ చిత్రంలో నటిస్తుండగా, ఆ సినిమా పూర్తయిన వెంటనే ఈ కొత్త ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# ఓటీటీకి డెకాయిట్ మూవీ..

అడివి శేష్ హీరోగా షానిల్ డియో తెరకెక్కించిన యాక్షన్ మూవీ 'డెకాయిట్'. సుప్రియ యార్లగడ్డ నిర్మించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఇక ఈ మూవీని ఏప్రిల్ 10న రిలీజ్ చేశారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ పరంగా ?అదరగొట్టింది. తొలిరోజే రూ. 15 కోట్లతో రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాకుండా కేవలం మూడు రోజుల్లోనే రూ.34.77 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్రాన్ని మే 8వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. ?అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సినిమా అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ మూవీ తెలుగుతో పాటు కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. కాగా.. ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్, ప్రకాశ్ రాజ్, కామాక్షి భాస్కర్ల కీలక పాత్రల్లో నటించారు.

# బ్రేకప్ తర్వాత మళ్లీ ప్రేమలో పడ్డ అక్షరా సింగ్.. కానీ ప్రియుడి పేరు మాత్రం సీక్రెట్‌గానే..!

భోజ్‌పురి సినీ పరిశ్రమలో ఒకప్పుడు హాట్ టాపిక్‌గా నిలిచిన పవన్ సింగ్- అక్షరా సింగ్ ప్రేమకథ మరోసారి వార్తల్లో నిలిచింది. గతంలో ఈ ఇద్దరి రిలేషన్‌షిప్ పెద్ద చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు బ్రేకప్ తర్వాత అక్షరా సింగ్ మళ్లీ ప్రేమలో పడినట్లు వెల్లడించడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో మాట్లాడిన అక్షరా సింగ్ తన లవ్ లైఫ్ గురించి ఓపెన్ అయ్యారు. "అవును, నేను ప్రస్తుతం ప్రేమలో ఉన్నాను" అని స్పష్టంగా చెప్పారు. అయితే ఆ ప్రేమ గురించి పూర్తి వివరాలు వెల్లడించడానికి ఇంకా సమయం ఉందని పేర్కొన్నారు. "ప్రేమ అనే పదంలోని మొదటి అక్షరం వద్దనే ఉన్నాను. పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత మరిన్ని విషయాలు చెబుతాను" అంటూ ఆసక్తికరంగా స్పందించారు. గతంలో పవన్ సింగ్‌తో అక్షరా సింగ్ ప్రేమలో ఉన్నారని, ఇద్దరూ పెళ్లి చేసుకుంటారని కూడా ప్రచారం జరిగింది. కానీ 2018లో పవన్ సింగ్ జ్యోతి సింగ్‌ను వివాహం చేసుకోవడంతో వారి బంధం ముగిసింది. అనంతరం అక్షరా సింగ్ ఆయనపై పలు ఆరోపణలు చేయడం కూడా పెద్ద చర్చకు దారితీసింది. ఇప్పుడు మళ్లీ ప్రేమలో ఉన్నానని చెప్పినప్పటికీ, తన ప్రియుడి పేరును మాత్రం అక్షరా సింగ్ వెల్లడించలేదు. "పేరు చెప్పితే దిష్టి తగులుతుందేమో అనిపిస్తోంది" అంటూ చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం తన ప్రేమను అర్థం చేసుకునే దశలో ఉన్నానని, భవిష్యత్తులో భాగస్వామి మనస్తత్వం తనకు సరిపోతుందా లేదా అన్నది తెలుసుకున్న తర్వాతే పెళ్లి గురించి ఆలోచిస్తానని ఆమె స్పష్టం చేశారు. మొత్తానికి, గత ప్రేమ విఫలమైనా ముందుకు సాగుతూ కొత్త జీవితాన్ని ఆహ్వానిస్తున్న అక్షరా సింగ్ నిర్ణయం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మరి ఈ అమ్మడు తన లవ్‌కి సంబంధించిన పూర్తి విషయాలు ఎప్పుడు బయట పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# ఓటీటీలోకి మలయాళం బ్లాక్ బస్టర్ 'భరతనాట్యం 2: మోహినియాట్టం'



మలయాళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టించిన బ్లాక్ బస్టర్ మూవీ 'భరతనాట్యం 2: మోహినియాట్టం' డిజిటల్ ప్రియుల ముందుకు వచ్చేస్తోంది. కృష్ణదాస్ మురళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ డార్క్ కామెడీ థ్రిల్లర్, థియేటర్లలో భారీ వసూళ్లను సాధించడమే కాకుండా సుమారు రూ.40 కోట్ల కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద విజేతగా నిలిచింది. ఇక థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ వేదికగా మే 8వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. సైజు కురుప్, సూరజ్ వెంజరమూడు, జగదీష్, వినయ్ ఫోర్ట్ వంటి హేమాహేమీలు నటించిన ఈ సినిమాలో రాపర్ బేబీ జీన్ కీలక పాత్రలో మెరిశారు. 2024లో వచ్చిన 'భారతనాట్యం' సినిమాకు ఇది సీక్వెల్. మొదటి భాగంలో భరతన్ నాయర్ కుటుంబం చుట్టూ ఉన్న రహస్యాలు, కుటుంబ గౌరవం కోసం వారు పడే ఇబ్బందులను చూపించారు. ఈ రెండో భాగం ఆ కథను మరింత ముందుకు తీసుకెళ్తుంది. భరతన్ నాయర్ మరణం తర్వాత అతని కుటుంబ సభ్యులు ఎదుర్కొనే చిత్రవిచిత్రమైన సంఘటనల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ముఖ్యంగా భరతన్ నాయర్ రెండో భార్య మరియు ఆమె పిల్లలు కథలోకి ప్రవేశించినప్పుడు అసలు గందరగోళం మొదలవుతుంది. కుటుంబ సభ్యులందరూ కలిసి తమ పూర్వీకుల ఊరికి వెళ్లాల్సి వస్తుంది. అక్కడ వారికి అనుకోని విధంగా కొన్ని వింతైన, అడపాదడపా భయపెట్టే సమస్యలు ఎదురవుతాయి. ఈ చిక్కుల నుంచి బయటపడటానికి వారు చేసే ప్రయత్నాలు, ఒకరినొకరు మోసం చేసుకోవడం, తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి సినిమాలో డార్క్ కామెడీ శైలిలో చూపించారు. అస్సలు ఊహించని పరిస్థితుల్లో ఒక నేరంలో ఇరుక్కుపోయిన ఈ కుటుంబం, తమ తెలివితేటలతో ఆ సమస్య నుండి ఎలా బయటపడింది? తమ మధ్య ఉన్న మనస్పర్థలను ఎలా పరిష్కరించుకుంది? అనేది ఈ సినిమా కథ. గత ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, విలక్షణమైన కథనంతో మలయాళ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. క్రైమ్ కామెడీ మరియు ఫ్యామిలీ డ్రామా కలయికతో రూపొందిన ఈ మూవీ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ ద్వారా డిజిటల్ ప్రేక్షకులకు కూడా చేరువ కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967